

తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
సోమవారం 28-10-2024
పేజీలు : 16

## ప్రతీ పేద కుటుంబానికి
# ఇందిరమ్మ ఇల్లు

ప్రతీ పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర అన్నారు. ఆదివారం జోగిపేట శ్రీరామ ఫంక్షన్ హాలులో జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి దామోదర హాజరైనారు. మంత్రి సమక్షంలో నూతన పాలక మండలి ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలిని మంత్రి షాలువాతో సత్కరించి అభినందించారు.

2

- రేవంత్ నాయకత్వంలో జరిగిన క్యాబినేట్ మీటింగులో నిర్ణయం
- రాజకీయాలకు అతీతంగా పేదలకు ఇండ్ల మంజూరు
-ప్రతీ నియోజకవర్గానికి 3500ఇండ్లు
- స్థలాలు లేని వారికి ఇల్ల స్థలాల కేటాయింపు
- జోగిపేట మార్కెట్ కమిటీ పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి దామోదర

# ఖేడ్‌కు ఐటిఐ

**నారాయణఖేడ్, అక్టోబర్ 27 ప్రజా జ్యోతి:** విద్యారంగంలో కాస్త వెనుకబడి ఉన్న నారాయణఖేడ్ నియోజకవర్గం ఆ రంగంలో ముందువరుసలోకి దూసుకెళ్ళేందుకు పోటీ పడుతుంది. ఎన్నో ఏళ్ళ ప్రాంత విద్యార్థుల ఐటీఐ కల నెరవేరనుంది. మారుమూల ప్రాంతం కావడం, గ్రామీణ వాతావరణం అధికంగా ఉండడం, అందుకు తోడు పేదరికం కారణంగా చాలా మంది విద్యార్థులు ప్రైవేట్ రంగాల్లో

మిగతా 2లో

- స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్
5 ఎకరాల స్థలంలో ఒకే చోట ఏర్పాటు
- అధికారుల పరిశీలన
- సీఎం వద్దకు ఫైల్





## కెసిఆర్ రాష్ట్రాన్ని
# అప్పుల కుప్ప చేసిందు
### అందుకే రైతుబరోసా ఆలస్యం
### –జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్

**అందోలు, అక్టోబరు27 (ప్రజాజ్యోతి):** కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిందు అందుకే రైతుబరోసా ఆలస్యం అవుతుందని జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ అన్నారు. ఆదివారం జోగిపేటలో నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవానికి జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలక వర్గాన్ని అభినందించారు. అనంతరం వారు

మిగతా 2లో

# పల్లెల్లో బెల్ట్ దందా.....!

- మత్తులో జోగుతున్న పల్లెలు
- కిరాణా షాపుల్లో విచ్చల విడిగా అమ్మకాలు
- పెడదారి పడుతున్న యువత
- పచ్చని సంసారాలను పాడు చేస్తున్న మద్యం
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు , ఎక్సైజ్ అధికారులు

జగదేవపూర్ మండలం లోని అన్ని గ్రామాల్లో మద్యం విచ్చల విడిగా ఏరులై పారుతోంది. ఒక్కో గ్రామంలో 3 నుంచి 10 వరకు బెల్టుషాపులు నడుస్తున్నాయి. గ్రామాల్లో విచ్చలవిడిగా కిరణ షాపులో అమ్మకాలు ఏరులై పారుతున్న మద్యం,చిన్నాభిన్నమవుతున్న కుటుంబాలు ఒక్కో క్వార్టర్‌పై . బీరు సీసా పై రూ. 20 నుంచి రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. విచ్చలవిడిగా మద్యం తాగడం వల్ల పలు గ్రామాల్లో గొడవలు జరిగి కటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయి.

**జగదేవపూర్, (ప్రజాజ్యోతి)**

2





# ప్రతీ పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

**అందోలు, అక్టోబరు27 (ప్రజాజ్యోతి):**
ప్రతీ పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర అన్నారు. ఆదివారం జోగిపేట శ్రీరామ ఫంక్షన్ హాలులో జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి దామోదర హాజరైనారు. మంత్రి సమక్షంలో నూతన పాలక మండలి ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలిని మంత్రి షాలువాతో సత్కరించి అభినందించారు. పాలక మండలి మార్కెట్ అభివృద్ధికి, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా పేదలకు అందించే ఇండ్ల గురించి మంత్రి స్పందిస్తూ ఇటీవల రేవంత్ నాయకత్వంలో జరిగిన క్యాబినేట్ మీటింగులో పేదలకు ఇండ్లు, ఇల్ల స్థలాలు అందించే విషయంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రతీ నియోజకవర్గానికి సమ ప్రాతిపదికన ఇల్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అందులో బాగంగా అందోలుకు 3500 ఇండ్లు మంజూరైనయినవన్నారు. పేదలకు అందించే ఇండ్ల విషయంలో రాజకీయాలకు తావులేదన్నారు. రాజకీయాలకు అతీతంగా పేదలకు ఇల్లు మంజూరు చేసే విధంగా క్షేత్ర స్థాయి పరిశీలన తర్వాతనే నిజమైన లబ్దిదారుల ఎంపిక చేయనున్నట్లు తెలినమపారు. ఇల్లులేని ,గుడిసెలు ఉన్న వారికి ఇల్లు శిథిలమైన పేదలకు ఇల్లు అందిస్తాం.నిజమైన అర్హులను గుర్తించడంలో రాజకీయాలు అవసరం లేదు. సొంత జాగలు లేని పేదలను గుర్తించి ప్రభుత్వ భూములలో ఇల్ల జాగలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజలను పేదరికం నుండి బయటకు తేవడమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

**-ప్రాంతీయ ప్రీతి సహజం**

అభివృద్ధి విషయంలో ప్రాంతీయ ప్రీతి సహజం అని మంత్రి దామోదర అన్నారు. నాకుటుంబం, నా ఊరు, నా మండలం, నా నియోజకవర్గం నా ప్రాంతం, అభివృద్ధి చెందాలనే ఆశ సహజంగానే ఉంటుందని, మనిషి ఆశా జీవి అని ప్రాంత అభివృద్ధి కాంక్ష అందరికీ ఉండాలని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రణాళిక బద్దంగా ముందుకు వెలుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్దిలో బాగంగా ఏరియా ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, జెఎన్టియూ యూనివర్సిటీ, పీజీ కలాశాల, వట్పల్లి మండలానికి 50 పడకల ఆసుపత్రి జోగిపేటకు నాలుగు లైన్ల రోడ్డు, జోగిపేట వ్యాపార వృద్ధి జరిగేందుకుకు మంజీర నది అవతల ఉన్న గ్రామాలను జోగిపేటతో అనుసందానించేందుకు అజ్జమర్రి బ్రిడ్జి, పాలిటెక్నిక్ కలాశాల ఇలా నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేసినట్లు తెలిపారు. ఎవరూ అడగక పోయినా నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పన దిశగా ఆలోచన తన మదిలో నిరంతరం ఉంటుందని అన్నారు. అందోలో నియోజకవర్గంలో 38700 మందికి రుణమాఫీ జరిగిందని, రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో సుమారు మరో 2000 కుటుంబాలకు రుణమాఫీ జరుగనుందని అన్నారు. ఇది పూర్తయితే 425కోట్ల అందోలు ప్రాతంలో రుణమాఫీ జరినట్లవుతుందన్నారు.

**-ట్రామా సెంటర్ల ఏర్పాటుకు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం**

అత్యవసర పరిస్థితుల్లో ఏదైనా ప్రమాదం సంభవిస్తే సంఘటనా స్థలం నుండి గంట లోపు ఆస్పిటల్ కు ప్రమాద బాధితులకు చేరవేసి చికిత్స అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ 30కీ.మీ ల పరిధిలో ఒక ట్రామా సెంటర్ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జిల్లాలో సంగారెడ్డి, కంకోల్, జోగిపేట, వట్పల్లి, అల్లాదుర్గ్ ప్రాంతాల్లో ట్రామా సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లెల్లో బెల్ట్ దందా....!

**జగదేవపూర్, అక్టోబర్27(ప్రజాజ్యోతి)**
జగదేవపూర్ మండలం లోని అన్ని గ్రామాల్లో మద్యం విచ్చల విడిగా ఏరులై పారుతోంది. ఒక్కో గ్రామంలో 3 నుంచి 10 వరకు బెల్టుషాపులు నడుస్తున్నాయి.గ్రామాల్లో విచ్చలవిడిగా కిరణ షాపులో అమ్మకాలు ఏరులై పారుతున్న మద్యం,చిన్నాభిన్నమవుతున్న కుటుంబాలుఒక్కో క్వార్టర్పై . బీరు సీసా పై రూ. 20 నుంచి రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. విచ్చలవిడిగా మద్యం తాగడం వల్ల పలు గ్రామాల్లో గొడవలు జరిగి కటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. మండలంలో 23 గ్రామ పంచాయతీలున్నాయి.ఎక్కువ శాతం మద్యం అమ్ముతున్నారుగ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మడంతో గ్రామస్తులు యువత తాగుడుకు బానిసై తాగిన మత్తులో పడి భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారు. రోజు అంత కష్ట కూలీ పని చేసి పుట గడుపుతున్నం...అని గ్రామం లోమద్యం అమ్మడం ద్వారా మా భర్తలు ఎక్కువ తాగి ఎక్కడ పడితే అక్కడ పడిపోతున్నారు అని గ్రామ మహిళలు అంటున్నారు.జగదేవపూర్ మండలంలో యువతకు ఎక్కువగా మత్తు పనియాలు బానిస కావటంతో నేడు అది అతిపెద్ద సమస్యగా పరిణమించాయి. మద్యానికి బానిసలుగా మారటం ఉత్సాహంతో ఉరకలెత్తాల్సిన యువత, జవసత్వాలు సన్నగిల్లి యవ్వనంలోనే శారీరకంగా, మానసికంగా నిర్వీర్యమైపోతున్నారు. చదువుకోవలసిన వయస్సులో చెడు వ్యసనాల బారిన పడుతూ యుక్తవయసులోనే అనారోగ్యానికి గురి అవుతున్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోకపోతే చేయిదాటే ప్రమాదం ఉంది. గంజాయి డ్రగ్ మాఫియాపై ప్రభుత్వాలు, పోలీస్శాఖ ఉక్కుపాదం మోపుతున్నప్పటికీ,విద్యార్థుల జీవితాలను మత్తులో ముంచేస్తోంది.ద్విచక్రా వాహనాలపై మద్యం సేవించి అతివేగంతో వాహనాలు నడుపుతూ ఎక్కువగా యువత రోడ్ ప్రమాదంలో చనిపోతున్నారు. దీని అంతటికి కారణం.. ఓటమిని తట్టుకోలేక, చదువులు బుర్రకు ఎక్కక, చెడు స్నేహాలు,వంటి అనేక కారణాల వల్ల వీరు వ్యసనాలకు అలవాటు పడి తమ విలువైన కాలాన్ని, ఆరోగ్యాన్ని, జీవితాన్ని కోల్పోతున్నారని అంటున్నారు. అయితే వీరు ప్రారంభంలో సరదాగా డ్రగ్స్ తీసుకొంటారు. లేదా ఎవరైనా వీరికి అలవాటు చేస్తారు.ఇలా ఈ విధంగా యువత మత్తులో చిత్తుగామారుతున్నారు. తల్లితండ్రులు నిరక్షరాశులుగా ఉండటమే దీనికి కారణమా, పిల్లల పట్ల సమయ పాలనా లేక వారిని పాటించుకోక పోవడం వల్ల యువత వ్యసనాలకు బానిసలు అవుతున్నారా..? చుదువు కొని ఉన్నత శిఖరాలకు చేరాల్సిన యువత ఎందుకు మత్తుకు బానిసలవుతున్నారు.

## లిపట్టించుకోని అధికారులు

గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. మద్యం అమ్మకాలు సిండికేట్గా మారడంతో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. హెూటళ్లు, కిరాణా షాపులు బెల్ట్ షాపులు గా తయారవుతున్నాయి. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు లాభార్జన ధ్యేయంగా గ్రామీణ ప్రాంతాల వారికి విక్రయిస్తున్నారు. మద్యం షాపులను రహదారుల పక్కన నిర్వహించరాదని అధికారికంగా వెల్లడించినప్పటికి గ్రామాల్లో రోడ్ల పక్కనే దర్జాగా మద్యం విక్రయిస్తున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

## నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి..

గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించడం వలన మద్యానికి బానిసైన కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడుతున్నాయి. చేసిన కష్టమంతా తాగుడికే ధారపోస్తున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి ఆకర్షితులవుతున్నారు. గ్రామాల్లో ఎక్కువగా ప్రజల మధ్య అల్లరులు, గొడవలు జరగడానికి మద్యం కారణమవుతోంది. బెల్టుషాపుల నిర్వాహకులపై ఎక్సైజ్ అధికారులు ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకుంటారో వేచిచుడాలి.

## కెసిఆర్ రాష్ట్రాన్ని
# అప్పుల కుప్ప చేసిండు

మొదటిపేజీ తరువాయి

రైతు బరోసా పై స్పందిస్తూ రైతు బరోసా విషయంలో ప్రతిపక్షాలు పెడబొబ్బలు పెడుతున్నాయని, ప్రభుత్వంపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మీకందరికీ తెలుసు గత ప్రభుత్వ పాలనలో కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతను బట్టి ఒక్కొక్కటిగా అన్నీ హామీలు నెరవేరుస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా ఆలస్యం అయినా తప్పకుండా రైతులకు ఎకరాకు 7500 అందుతుందని ఎవరూ ఈ విషయంలో దిగులుపడవద్దని అన్నారు.

**-హైవే గా అల్లాదుర్గం మెటల్ కుంట రోడ్డు**

అల్లాదుర్గం నుండి మెటల్ కుంట రోడ్డు హైవేగా అభివృద్దికి చేసేదుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. గతంలో ఈ రోడ్డు వేయడం కోసం తాను దామోదరతో కలిసి కృషి చేసినట్లు తెలిపారు. అల్లాదుర్గం మెటల్ కుంట రోడ్డు హైవే గా మారితే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గతంలో తాను ఎంపిగా ఉన్నపుడు 161 హైవేకు అనుమతులు తీసుకురావడం కోసం తాను చేసిన కృషిని ఈ సందర్బంగా గుర్తుచేసారు.

**-అందోలు అభివృద్ధిలో తన వంతు పాత్ర**

అందోలు అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తానని జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ అన్నారు. అందోలు నియోజకవర్గ అభివృద్ధి కొరకు అవసరమైన నిధులు తేవడంలో మంత్రి దామోదర తో కలిసి కృషి చేస్తానని అన్నారు. ఎంపీ నిధులతో పాటు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వీలైనన్ని ఎక్కువ నిధులు తీసుకు వచ్చి నియోజకవర్గ అభివృద్దికి కృషి చేయనున్నట్లు బరోసా ఇచ్చారు.

# ఖేడ్కు ఐటిఐ

విద్యను అభ్యసించలేక చదువులను మధ్యలోనే చాలించేస్తున్నారు. ఐటీఐ ప్రాంతంలో ఉంటే టెక్నికల్ కోర్సులు చదివి జీవితంలో ఎలాగోలా స్థిరపడాలన్న కోరిక చాలా ఏళ్ళుగా నెరవేరడంలేదు. కాగా ఐటీఐ ఏర్పాటు కోసం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి ఎన్నికైన నుంచి కషి చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పెద్దశంకరంపేటలో జరిగిన సీఎం ఎన్నికల ప్రచార సభలో కూడా ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రాంతంలో ప్రభుత్వ ఐటీఐ ఏర్పాటు చేసి విద్యార్థుల కోరిక నెరవేర్చాలని చేసిన విజ్ఞప్తికి సీఎం రేవంత్రెడ్డి సానుకూలంగా స్పందించారు.

**ఐటీఐ ఏర్పాటుకు అడుగులు..** ఖేడ్లో ఐటీఐ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలంటూ వచ్చిన ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వ ఉపాధి మరియు శిక్షణాశాఖ చర్యలు చేపట్టింది. ఖేడ్లో కొత్తగా ప్రభుత్వ ఐటీఐ ఏర్పాటుకు అనువైన 2 ఎకరాల ప్రభుత్వ భూమి పరిశీలించి వెంటనే నివేదిక సమర్పించాలంటూ సంబందిత రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పటాన్చెరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ను ఎన్.శ్రీనివాస్ను ఆదేశించారు. దీంతో ఆయన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, ఆర్డీఓ అశోక చక్రవర్తితో కలిసి ఖేడ్ పట్టణానికి దగ్గరలోని జూకల్ శివారులో అనువైన 2.20ఎకరాల స్థలాన్ని పరిశీలించి ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. ఐఈఐ సమీపంలోనే రూ.10కోట్లతో ఏర్పాటు కానున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్కు సైతం రెండున్న ఎకరాల స్థలాన్ని పరిశీలించారు.

**ఐదు కోర్సులతో ప్రారంభం..** వచ్చే విద్యాసంత్సరం నుంచి ఐదు కోర్సులతో ఐటీఐ ప్రారంభం కానుంది. ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, వెల్డర్, సోలార్ టెక్నాలజీ, బాలికలకోసం ఫ్యాషన్ డిజైన్, అండ్ టెక్నాలజీ కోర్సులను ఏర్పాటుకు ప్రతిపాదించారు. బాల, బాలికలు ఐటీఐ కోర్సులు చదువుకునేలా ఇరు వర్గాలకు అనువైన కోర్సులను ప్రతిపాదించారు. జహీరాబాద్ ప్రాంతంలో నిమ్స్ ఏర్పాటవుతున్నందున అత్యధికంగా పరిశ్రమలు రానున్నాయి. ఆ పరిశ్రమల్లో వెనువెంటనే ఉద్యోగావకాశాలు పొందేలా ఉండేందుకోసం వెల్డర్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ కోర్సులు ఉపయోగపడనున్నాయి.

**ప్రారంభం అనంతరం ఏటీసీ కోర్సులు..** ఐటీఐ ప్రారంభించాక విద్యార్థుల ఆసక్తి, డిమాండ్ మేరకు ఏటీసీ కోర్సులను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టనున్నారు. ఏటీసీలో ఏడాది కాలపరిమితితో మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమెషన్, ఇండస్ట్రీయల్ రోబోటిక్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టిజం యూసింగ్ అడ్వాన్స్డ్ టూల్ సెక్టార్ క్యాపిటల్ గూడ్స్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్, రెండేళ్ళ కాలపరిమితితో బేసిక్ డిసిగ్నేర్ అండ్ వర్టుయల్ వెరిఫైర్ (మెకానికల్), అడ్వాన్స్డ్ సీఎన్సీ మిషనింగ్ టెక్నీషియన్ సెక్టార్%-% క్యాపిటల్ గూడ్ సాండ్ మాన్యుఫ్యాక్చరింగ్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికిల్ కోర్సులను సైతం ప్రవేశ పెట్టనున్నారు.



## బీరప్ప స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే


**తాండూర్ అక్టోబర్ 27 ప్రజా జ్యోతి:-** తాండూరు మండలం గోనూర్ గ్రామ శివారులోని శ్రీశ్రీశ్రీ శివయోగి శ్రీ గురు భీరప్ప స్వామి ఆశ్రమానికి చేరుకున్న తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సుక్షేత్రం - మాచనూర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరికి దైవచింతన ఎంతో ముఖ్యమని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు స్వాగతం పలికిన స్వేరో సభ్యులు



**పరిగి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):**
పరిగి మీదుగా గుర్మిట్కాల్ విద్యా సంస్థ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వెళ్తున్న డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ (మాజీ ఐపీఎస్, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కార్యదర్శి) పరిగిలో అల్పాహారం తీసుకున్న తర్వాత ప్రవీణ్ కుమార్ తో మాట్లాడుతూ స్వేరో నెట్వర్క్లోభాగంగా పేద విద్యార్థులను విద్యాపరంగా ప్రోత్సహించి వారిని అత్యున్నతమైన వివిధ రంగాలలో రాణించేలా అందరూ ప్రయత్నించాలని తద్వారా బడుగు బలహీనవర్గాల విద్యార్థులు, తల్లిదండ్రులు అందరూ సమ సమాజ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో స్వేరో ఇంటర్నేషనల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్నాపూర్ శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, స్వేరో ఇంటర్నేషనల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచన్పల్లి శ్రీనివాస్ స్వేరోస్ జిల్లా నాయకులు వెంకటయ్య, బుచ్చన్న, రాజేందర్, బోడ వెంకటేష్, నర్సింలు, కృష్ణ, గెజిటెడ్ హెచ్ యం బసిరెడ్డి, ఆనంద్ గౌడ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సెక్రెటరీ సస్పెండ్




**నారాయణఖేడ్, అక్టోబర్ 27 ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని సంజీవనరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంక్ సెక్రటరీ జే మహేష్ రెడ్డి సస్పెండ్ చేసినట్లు డిసిసి బ్యాంక్ జిల్లా అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రూ.5,94,691 దుర్వినియోగం చేసినట్లు ప్రాథమిక విచారణ వెల్లడైంది. అతనికి విధుల నుంచి తక్షణం తొలగిస్తున్నట్లు ఒక ప్రకటన తెలిపారు.

# బిజెపిని మరింత బలోపేతం చేస్తాం



**-బిజెపిపై మొగ్గు చూపుతున్న యువత**
**-సభ్యత నమోదులో మేమే నెంబర్ వన్**
**-మొబైల్ యాప్ ద్వారా సభ్యత్వ నమోదు కార్యక్రమం**
**-రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్**

**తాండూర్ అక్టోబర్ 27 ప్రజా జ్యోతి :-**
బిజెపి సభ్యత్వ నమోదులో జిల్లాలోని నంబర్ వన్ స్థానంలో నిలుపుతామని జిల్లా కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. బిజెపి తాండూరు మండల అధ్యక్షుడు ప్రభు శంకర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరైనారు. ఆదివారం రోజు మండలంలోని చింతామణి పట్నం , చెంగోలు, పర్వతాపూర్, గౌతాపూర్ గ్రామాలలో మొబైల్ యాప్ ద్వారా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి మండలంలో బలమైన క్యాడర్ ఉందని పేర్కొన్నారు. ఇదివరకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ళ పార్లమెంట్ నుంచి ఘన విజయం సాధించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం వెనక ప్రతి కార్యకర్త శ్రమ ఉందన్నారు.
అంతే గాకుండ రాబోవు రోజుల్లో పార్టీని మరింత పటిష్టం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడ మెజారిటీ సీట్లు సాధించాలనే లక్ష్యంతో కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు .దేశాన్ని సుదీర్ఘ కాలం పాటు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ వారసత్వ రాజకీయాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్య విలువల్ని కాలరాస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అవినీతి కుంభకోణాలు చేసి దేశ ఆర్థిక అభివృద్ధిని అడ్డుకుందని అన్నారు. దేశాన్ని అభివృద్ధి పరచాలంటే అది కేవలం బిజెపితోనే సాధ్యమవుతుందని, భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రజలందరూ మూడోసారి కూడా తీర్పునిచ్చారు అన్నారు. యువకులు పెద్ద మొత్తంలో బిజెపిలో చేరాలని పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు శాంత కుమార్ ,నాయకులు వడ్ల విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గౌతాపూర్ సాయిరెడ్డి ,కిరణ్ ముదిరాజ్, కురువ మల్లేష్, రవికుమార్, మల్లికార్జున్ లు పాల్గొన్నారు







# ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో గిరిజనుల పై పోలీసులతో లాటి చార్జీ ఇదేనా ప్రజా పాలనా?

## బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్

**పరిగి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):**
కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లోని రోటి బండ తండా వాసుల భూములను ఫార్మా కంపెనీ అభివృద్ధి పేరు తో పోలీసుల ద్వారా దాడి చేయించి గిరిజనులను భయభ్రాంతులకు గురి చేయడం ప్రభుత్వం మొండి వైఖరిని మార్చుకోవాలని బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి పేరు తో పేదల భూములు లక్కోవడంను గట్ట్యా నాయక్ తీవ్రంగా వ్యతిరేకంచారు. రైతు లకు ఉన్న ఒక ఎకరం, రెండు ఎకరాలు భూములను ప్రభుత్వం లాక్కుంటే వారికీ జీవనం ఎలా, నియోజకవర్గలో భూస్వాముల దొరల భూములు వేయిల ఎకరాలు ఉన్నాయి కదా కేవలం పేదలను మాత్రమే టార్గెట్ చెయ్యడం ప్రజా పాలన కాదని అన్నారు. ప్రభుత్వం తీరును ఇప్పటికైనా మార్చుకోవాలి లేదంటే తర్వాత జరిగే పరిణామలకు ప్రభుత్వమే బాధ్యతలు వహించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో వివిధ పార్టీ లను ప్రజా సంఘాల ను కలుపుకొని సెక్రటేరియట్ ను ముట్టడిస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీఎంపీ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జీ గోవింద్ నాయక్, బీఎంపీ పార్టీ దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, మూడవత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ,ల అభ్యున్నతికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలి

## తెలంగాణ హక్కుల పోరాట సమితి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శాఖమూరి యాదగిరి హెూలియదాసరి



ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,సబ్ ప్లాన్ నిధులను అమలు చేయాలని,59 ఎస్సీ,33 ఎస్టీ ల అభ్యున్నతికి,సంక్షేమానికి బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులను కేటాయించాలి తెలంగాణ హక్కుల పోరాట సమితి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శాఖమూరి యాదగిరి హెూలియదాసరి,ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ,,,,,ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలు గా ధర్నాలు,పోరాటాలు,నిరసనలు సాగాయని గుర్తు చేశారు.59 ఎస్సీ కులాలు,33 ఎస్టి ఉప కులాలు వారి అనేక ధర్నాలు,రాస్తారోకోలు,నిరసన దీక్ష చేసిన ఒత్తిళ్లకు తలొగ్గి న ప్రభుత్వాలు ఎట్టకేలకు ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,సబ్ ప్లాన్ చట్టం - 2013 లో ఏర్పాటు కు రూపు దిద్దుకుందని,కానీ అమలులో ముందుకు పోనీ దుస్థితి, మళ్ళీ అదే నిర్లక్ష్యం పేరుకే నిధుల కేటాయింపులు,ఆచరణలో ఖర్చు చేయని పరిస్థితి,పైగా దారి మళ్లింపులు దళితుల పైన,గిరిజనుల పైనా ప్రేమంతా మాటల్లోనే.ఇకనైనా ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,సబ్ ప్లాన్ చట్టం నిధులను అమలు చేయాలని కోరుతూ విజ్ఞప్తి చేస్తున్నామని వారు అన్నారు,2014 నుంచి 2024 ఇప్పటి వరకు 59 ఎస్సీ కులాల వారు ఎంతమందికి ఎస్సీ కార్పోరేషన్ లలో,తదితర ఇతర శాఖలలో,లోన్లు,సబ్ సిడీ లోన్ లు తీసుకున్న వారికి ఇచ్చారో వివరాలు రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం ద్వార సమాచారం విడుదల చేసి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

దళిత కులాల పైన రోజు రోజుకు దాడులు,అవమానాలు కొనసాగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నాను.

33 ఎస్టి ఉప కులాల వారికి,59 ఎస్సీ కులాల వారికి ప్రతి ఒక్కరికీ 60 చదరపు గజాల ప్రభుత్వ స్థలంను లేదా డబుల్ బెడ్ రూమ్ లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి %+.ూ%.29 ని ఉపసంహరించుకోవాలని గ్రూప్ - 1 అభ్యర్థులకు న్యాయం చేయాలని వారు కోరారు,రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న 59 ఎస్సీ కులాల కుల గణన న పైన ఎస్సీ కులాల వారికి చైతన్యం తీసుకురావాలని దళిత,గిరిజన ప్రజా సంఘాల నాయకులకు కృషి చేయాలని వారి సందర్భంగా అన్నారు,




## జోగిపేటలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 1కె రన్

**అందోలు, అక్టోబరు27 (ప్రజాజ్యోతి):** జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం 1కె రన్ నిర్వహించారు. ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాన్సర్ అవగాహన వారోత్సవాలలో భాగంగా స్థానిక స్టేడియం గ్రౌండ్ నుంచి కార్యక్రమాన్ని అంబేద్కర్ చౌరస్తా మీదుగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శిలు డాక్టర్ కె .అనంతరెడ్డి, ఆకుల రాంబాబు, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఆకుల మానయ్య, లయన్స్ క్లబ్ పట్టణ అధ్యక్షులు అల్లే శ్రీకాంత్, కోశాధికారి జి. సంతోష్, మండల విద్యాధికారి బండి కృష్ణ, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, లెక్చరర్లు ఉపాధ్యాయులు వెంకటేశం, విట్టల్, త్రినాథరావు, నవీన్, కుమారస్వామి, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అందోల్ ఏరియా ఆసుపత్రిలో మంత్రి ఆకస్మిక తనిఖీ



**అందోలు, అక్టోబరు27 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆదివారం జోగిపేట పట్టణంలో జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంకు మంత్రి హాజరై, తిరుగు ప్రయాణంలో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని అన్ని విభాగాలను కలియ తిరిగి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాల్సిందిగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆస్పత్రి వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు. ఆస్పత్రిలోని రోగులతో మంత్రి మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందోల్ ఏరియా ఆసుపత్రిలో అన్ని విభాగాలను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తామన్నారు..

## పేదలకు ఆపద్బాంధవుడు వెంకట్ గౌడ్ ( గజినీ )



**కొల్చారం (ప్రజాజ్యోతి )** నిరుపేదలకు అండగా నిలుస్తూ ఆపద్బాంధవుడులా తనకు తగిన ఆర్థిక సహాయం అందజేస్తున్న అప్పాజీపల్లి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, మండల గౌడ సంఘం అధ్యక్షులు, నాయిని సునీత వెంకట్ గౌడ్ (గజిని) . ఆదివారం నాడు అప్పాజీ పల్లి గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల లక్ష్మయ్య అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అప్పాజీపల్లి గ్రామస్తుడైన పిచ్చకుంట్ల లక్ష్మయ్య గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మెదక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు ఆరోగ్యం కుదుటపడకపోవడంతో శనివారం హైదరాబాద్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు మృతుడు లక్ష్మయ్య అంత్యక్రియలు ఆదివారం నాడు స్వగ్రామంలో నిర్వహించారు ఆయన అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి నా నాయిని వెంకట్ గౌడ్ (గజిని) లక్ష్మయ్య అంత్యక్రియలలో పాల్గొన్నారు. ఆయన వెంట చింతల కిషన్, పిచ్చకుంట్ల నర్సింలు, బాగా య్యాల పోచయ్య, తిమ్మక్క పల్లి నర్సింలు, తదితరులు ఉన్నారు.

## అందోలు నియోజకవర్గ ముఖ్య నాయకులతో జిల్లా అధ్యక్షురాలు గోదావరి సమావేశం

**అందోలు, అక్టోబరు27 (ప్రజాజ్యోతి):**



అందోలు నియోజ కవర్గ ముఖ్య నాయకులతో జిల్లా అధ్యక్షురాలు గోదా వరి అంజిరెడ్డి జిల్లా పార్టీ కార్యాల యంలో సమావేశం నిర్వహించారు. ఆది వారం జిల్లా పార్టీ కార్యాలయంలో అందోలు నియోజ కవర్గ ముఖ్య కార్య కర్తలతో నిర్వ హించిన సమావే శంలో జిల్లా అధ్య క్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లా డుతూ క్రియాశీల సభ్యత్వ నమోదు గురించి వివరించారు. నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల్లో 100కు మించి సాధారణ సభ్యత్వం చేసిన వారికి క్రియాశీల సభ్యత్వం ఎలా చేయాలో తెలియజెసారు. కార్యకర్తలు ఎవరైనా 100 కంటే ఎక్కువ సభ్యత్వాలు చేసిన సభ్యులు క్రియాశీల సభ్యత్వాలకు అర్హులని, అలాంటి వారికి మండల అధ్యక్షులు వారి వారి మండలాల్లో క్రియాశీల సభ్యుల నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. మండల అధ్యక్షులకు వారి వారి మండలాలలో క్రియాశీల సభ్యత్వ నమోదుకు అవసరమైన బుక్ లెట్ కాపీలను జిల్లా అధ్యక్షురాలు గోదావరి అందజేసారు. ఈకార్యక్రమంలో సభ్యత్వ ఇంచార్జ్ దేశ్ పాండే, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరాకులకర్ణి, జిల్లా ఉపాధ్యక్షులు పోచారం రాములు, వెంకట నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు పల్వట్ల జగదీశ్వర్, మండల అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్(చౌటకూర్), కుమ్మరి పండరి(పుల్కల్), సురేష్ గౌడ్(వట్‌పల్లి), నాగరాజు(రాయికోడ్), సంగమేశ్వర్(రేగోడ్), నవీన్ గుప్తా(టేక్మాల్), యాదగిరి(అల్లాదుర్గ్), మునిపల్లి నుండి శ్రీనివాస్, జోగిపేట నుండి సుజిత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## మరిన్ని నిధులు ఇవ్వండి

### ముఖ్యమంత్రి ని కోరిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, అక్టోబర్ 27 ప్రజా జ్యోతి:** నారాయణఖేడ్ ప్రాంతాన్ని మరిన్ని నిధులు ఇచ్చి ప్రాంత అభివృద్ధికి సహకరించాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఆదివారం హైదరాబాద్ ముఖ్యమంత్రి కార్యాలయంలో రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మొదటి లిస్టులోనే ఖేడ్ ప్రాంతానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మా ప్రాంతానికి అనేక నిధులు ఇచ్చి అభివృద్ధికి తోడ్పాటు అందించగలదని కోరారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ శాసనసభ్యులు యేన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల శాసనసభ్యులు అనూరుద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**జగదేవపూర్, అక్టోబర్26(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలం బిజి వేంకటాపూర్ గ్రామంలోని చికోటీ నవ్య కు వైద్య ఖర్చులు నిమిత్తం మంజూరైన రూ. 21 వేల సిఎం సహాయనిది చెక్కును శనివారం బాధిత కుటుం సభ్యులకు మండల పార్టీ అధికార ప్రతినిధి చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అందజేశారు.కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు పోకల బాబు, మాజీ కొండ పోచమ్మ డైరెక్టర్ నరేష్, మాజీ అధ్యక్షుడు రాజు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, గ్రామ యూత్ అధ్యక్షులు నరేష్, సీనియర్ నాయకులు మల్లేశం, రామస్వామి, వెంకటేష్, సత్యనారాయణ, భాస్కర్, ఇంద్రసేనా, కొండైయ్య, యూత్ నాయకులు వెంకటేష్, గణేష్ , రూపేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల సేవలు మరువలేనివి

చేర్యాల ప్రజాజ్యోతి :

సమాజ సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న పోలీసుల సేవలు ఎంతో గొప్పవని వివేకానంద టీచర్స్ అసోసియేషన్ చేర్యాల గౌరవాధ్యక్షులు మీస వెంకటేశ్వర్లు అన్నారు.వివేకానంద టీచర్స్ అసోసియేషన్ చేర్యాల రక్తదాన్ సేవ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరులకు నివాళిగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చేర్యాల ప్రాంత రక్తదాతల ద్వారా 50 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు , బాల భాస్కర్,నితీశ్, అమరెందర్ రెడ్డి, సిద్దారెడ్డి, రక్తదాతలు సిద్ది శ్రీనివాస్, అరవింద్, పరమేశ్వర్,నరిగె శ్రీనివాస్, రజనీకాంత్, గణేష్, కర్ణాకర్, రాజేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి

**- భద్రతా ప్రమాణాలు పాటించాలి**
**- అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తే**
**- ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం**
**- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :




జిల్లా లో అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తే ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ జిల్లా పట్టణ పరిసర ప్రాంత పరిధిలోని ఆయా గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసిన, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసిన, విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.దీపావళిని పురస్కరించుకుని బాణాసంచా విక్రయదారులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విక్రయాలు జరిపితే చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.తాత్కాలికంగా షాపులు ఏర్పాటు చేసుకునే షాప్ లో యజమానులు సంబంధిత ఏసిపి, ద్వారా తప్పకుండా పర్మిషన్ తీసుకోవాలని సూచించారు.షాపుల వద్ద ఎలాంటి ప్రమాదం జరగకుండా అన్ని రకాల సేఫ్టీ మెజర్స్ తీసుకోవాలని. బాణాసంచా దుకాణాలతో ప్రజలకు ఏదైనా ఇబ్బందికరంగా ఉంటే వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు కాల్ చేసి వివరాలు తెలపాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ సూచించారు.

## విశ్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూహిక అగ్నిహోత్రం






సిర్గాపూర్ అక్టోబర్ 27(ప్రజాజ్యోతి)

:సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కద్పల్ గ్రామంలో ఆదివారం 100కు పై మందితో అగ్నిహోత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ ఫౌండేషన్ ధర్మ సైనికులు మాట్లాడుతూ...పర్యావరణ రక్షణకు మానవ మనుగడకు అగ్నిహోత్రం దోహదపడుతుందని, నిత్యం అగ్నిహోత్రం చేయడంతో పర్యావరణాన్ని రక్షించడంతోపాటు ప్రజల్లో ఆధ్యాత్మికత పెరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో పర్యావరణానికి ముప్పు పొంచి ఉందని ప్రతి ఒక్కరూ తమ గృహాల్లో రోజు ఉదయం సాయంత్రం సమయంలో అగ్నిహోత్రం చేయడంతో పర్యావరణాన్ని కాపాడడంతోపాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యంగా ఉంటారన్నారు. అగ్నిహోత్రం చేయడం ద్వారా ఆయురారోగ్యంతో పాటు సుఖ శాంతి సమృద్ధి లభిస్తాయన్నారు. అగ్నిహోత్రం అనేది ఆధునిక సమస్యలకు పరిష్కారమని, ప్రకృతి ప్రసాదించిన వాటిని నాశనం చేయడం వల్ల తినడానికి తిండి త్రాగడానికి స్వచ్ఛమైన నీళ్లు కరువైనట్లే ఇప్పుడు పీల్చడానికి గాలి కూడా దొరక్కుండా పోతుందన్నారు. అగ్నిహోత్ర చేయడం వలన లోక కళ్యాణం జరుగుతుందని, అందులో మన కళ్యాణం భాగమై ఉంటుందని, అగ్నిహోత్రం చేయడం వలన మనకు కలిగే ప్రయోజనాలు

అగ్నిహోత్ర చేసే సమయంలో వెలువడే వాయువు మనం పీల్చుకోవడం వల్ల మనలో ఉన్న అవయవాల శుద్ధి, ఒత్తిడి తగ్గిస్తుంది, ఏకాగ్రత ఆలోచనల సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. పాజిటివ్ థింకింగ్ మంచి క్రమశిక్షణ అలవాటు అవుతుందని, చెడు వ్యసనాలకు దూరం చేస్తుందన్నారు. బీపీ, షుగర్ ని కంట్రోల్ చేస్తుందని, మన ఇంటిలోకి ఎలాంటి నెగటివ్ పవర్ ని విషవాయువులని రాకుండా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అబద్ధాపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఐదు డీఏలు పెండింగ్‌లో పెట్టింది**
**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**



సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం 127 మందికి 28.65 లక్షల రూపాయిల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఐదు డీఏలు పెండింగ్‌లో పెట్టిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో రబీకి, యాసంగికి రైతు బంధు ఇచ్చారన్నారు.అబద్ధాపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ మూడుసార్లు రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రైతుబంధు ఇవ్వకుండా మోసం చేస్తుందన్నారు.ఆడపడచులకు రెండు బతుకమ్మ చీరలు ఇస్తామని ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు .నిరుద్యోగ యువతకు ఏడాదిలోపు లక్ష ఉద్యోగాలు ఇస్తామన్నారు.అని అధికారంలోకి వచ్చి 11 నెలలు కావొస్తుంది.. కానీ, 25000 ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. పిఆర్సి కూడా ఇవ్వలేదన్నారు. పేదలకు ఇల్లు ఇవ్వకుండా ఉన్న ఇళ్లను కూలగొడుతున్నారన్నారు.కేసీఆర్ హయాంలో సర్కార్ దవాఖానలో ఆడపిల్ల పుడితే.. 13వేల రూపాయలు ఇచ్చి, కేసీఆర్ కిట్ ఇచ్చి, తల్లిబిడ్డను క్షేమంగా ఇంటివద్ద చేర్చే వారన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 13వేల రూపాయలు ఇవ్వట్లేదు. కేసీఆర్ కిట్ ఇవ్వట్లేదు. అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్స్ తదితరులు పాల్గొన్నారు



## అందెభాస్కర్ కుటుంబాన్ని పరమర్శించిన సుల్తాన

**-ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్.**

రాయపోల్ అక్టోబర్ 27 ప్రజా జ్యోతి

మిరుదొడ్డి మండలం అందె గ్రామానికి చెందిన ప్రజా ఉద్యమకారుడు కళాకారుడు అందె భాస్కర్ తండ్రి కామ్రేడ్ అందె బాలయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ వారి స్వగ్రామం అందెలో కుటుంబాన్ని పరామర్శించి మనొధైర్యం కల్పించారు. కామ్రేడ్ బాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుల్తాన మాట్లాడుతూ కామ్రేడ్ బాలయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. బాలయ్య మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్ట్ మన్నె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రాయపోల్ మండల తాజా మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి**

రాయపోల్ అక్టోబర్ 27 ప్రజా జ్యోతి

రాయపోల్ మండలంలోని ఎల్కల్ గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ పిట్ల స్వామి తండ్రి బాలయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న రాయపోల్ మండల తాజా మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి. ఎల్కల్ గ్రామ అధ్యక్షులు మల్లేశం మాజీ రైల్వే బోర్డు మెంబర్ రేకుల లక్ష్మారెడ్డి. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమార్ గణేష్ తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు ఇలాంటి ఆపద వచ్చిన పార్టీ ఆదుకుంటుందని వారు స్పష్టం చేశారు. ఏ పార్టీలో లేనివిధంగా బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలను ఆదుకునేందుకు ప్రత్యేక నిధిని ఉద్యమ నాయకులు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టడం జరిగిందని వారు గుర్తు చేశారు. పేద ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు.



## సాయిబాబా స్ఫూర్తి తో పౌర ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కు గొంతు విప్పాలి



సిద్దిపేట ప్రజాజ్యోతి: ప్రొఫెసర్ సాయిబాబా ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకు వెళ్లి పౌర ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, రచయితలు గొంతు విప్పాలని వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు.. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఇటీవల మరణించిన సామాజిక ఉద్యమ నేత ప్రొఫెసర్ జి. ఎన్. సాయిబాబా సంస్మరణ సభజరిగింది. తెలంగాణ పౌరహక్కుల సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాగుల భూపతి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకుడు జి. సత్తయ్య అధ్యక్ష్యతన జరిగిన సంస్మరణ సభలో తెలంగాణ పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణ రావు,సాయిబాబా కూతురు మంజీర, రచయిత దారం మల్లా రెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు సంఘం, మంజీరా రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు కె. రంగాచారి, ప్రజా కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు జాన్, ప్రజా నాట్య మండలి రాష్ట్ర నాయకుడు రాజ నర్సింహ, సీపీఎం నాయకుడు గోపాల స్వామి,సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్,భారత దేశభక్త ప్రజా తంత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రమౌళి,విరసం నాయకుడు రామచంద్రం,కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అభినవ్,డీటీ ఎఫ్ నాయకుడు రాజి రెడ్డి, సీనియర్ జర్నలిస్టు కూతురు రాజిరెడ్డి, డి బీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పి. శంకర్, గొల్ల కుర్మ యాదవ సంఘం రాష్ట్రం నేత పోచబోయిన శ్రీహరి, పిడిఎసు నా యకులు వి . సంతోష్, శ్రీకాంత్, కవి, రచయిత పొన్నాల బాలయ్య,%ూ×ూఫీ% నాయకుడు జనార్ధన్ ,కాంగ్రెస్ నాయకుడు ఆకుల దే వెందర్ ప్రసంగించారు.వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జీ. ఎన్ సాయిబాబా తన జీవితాంతం ఆదివాసీల హక్కుల కోసం పోరాటం చేశాడని అన్నారు. దేశ సంపద, సహజ వనరులు కార్పొరేట్ శక్తులకు కాకుండా ఈ దేశ ములవాసులకు, ఆదివాసులకు,పేద ప్రజలకు దక్కాలని సాయిబాబా తపన పడ్డాడని తెలిపారు.. ప్రజల కోసం పోరాడుతున్న ప్రజా ఉద్యమాలపై అణిచివేత కు వ్యతిరేకం గా పోరాటం చేశాడని అన్నారు.. గ్రీన్ హంట్ కు వ్యతిరేకం గా, కగార్ యుద్దానికి వ్యతిరేకం గా ప్రజా స్వామిక వాదులను కూడగట్టి పోరాటం చేశాడని అన్నారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకం గా సాయిబాబా గొంతు విప్పాడని అన్నారు. ప్రజాస్వామిక తెలంగాణ కోసం సాయిబాబా పోరాటం చేశాడని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం లో కీలక పాత్ర నిర్వహించాడని అన్నారు..ఆయన చేసిన పోరాటాలు గిట్టని ప్రభుత్వాలు ఆయన పై కక్ష కట్టి ఉపా చట్టం కింద అరెస్ట్ చేసి జైల్లో పెట్టారని అన్నారు..

## కొండపోచమ్మకు భక్తుల సందడి



జగదేవపూర్,అక్టోబర్27(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండలంలో కొండపోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం కొమురెల్లి మల్లన్నను దర్శించుకున్న భక్తులు మధ్యాహ్నం కొండపోచమ్మకు ఆలయానికి చేరుకుని అమ్మవారకి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, నాయకులు అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది కనకయ్య, లక్ష్మణ్, సుధాకర్, హరి, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## మృతిరాలి కుటుంబానికి పరామర్శ

జగదేవపూర్, అక్టోబర్27(ప్రజాజ్యోతి)



కుకునూరు పల్లి మండలంలోని చిన్నకిష్టాపూర్ గ్రామానికి చెందిన శాస్త్రిక అనే యువతి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్లోని నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇన్ చార్జీ వంటేరు ప్రతాప్ రెడ్డి మృతిరాలి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. మృతి గల కారణాలను అడిగితెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కనకయ్య మాజీ వైస్ ఎంపిపి భగవాన్, మాజీ సర్పంచ్ రాజగౌడ్, నరేందర్ రెడ్డి, దుర్గ రెడ్డి, గోపాల్ రెడ్డి , సంతోష్ చారి మల్లారెడ్డి బాల మల్లు రాజు తదితరులున్నారు.

## ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

**రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.**
**రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడం చాలా దారుణం**
**వెంటనే రైతులకు రైతు భరోసా ఇవ్వాలి**
**మండల సీనియర్ నాయకులు జీడిపల్లి బాగారెడ్డి.**



రాయపోల్. రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మండల సీనియర్ నాయకులు జీడిపల్లి బాగారెడ్డి అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన వ ా ట్ల్ా డ్ ు త్ ా ఆడబిడ్డలకు రూ.2500 పంపిణీ, పింఛన్ల పెంపు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. మూసీ నది ప్రక్షాళన పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాధనాన్ని వృధా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. రైతుబంధు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కనీసం రబీ సీజన్లోనైనా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆచరణ సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చిందన్నారు. దేవతలపై ప్రతిజ్ఞలు చేస్తూ ఆరు నెలల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన హామీలన్నీ ఎక్కడ పోయాయని నిలదీశారు. వెంటనే ప్రభుత్వం వృద్ధులకు రూ.4 వేలు, మహిళలకు రూ.2500, తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ఒక డిఏ ప్రకటన తో ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి

- బంగారం అపరించిన నలుగురు వ్యక్తుల అరెస్టు
- ఒంటరిగా వెళ్తున్న వ్యక్తి వద్ద బంగారం దొంగిలింత
- పూజలు చేసి ఇస్తామని ఉంగరం అపహరణ
- తక్కల్లపల్లి గేటు వద్ద దొంగతనం ఘటన
- పోలీసుల వాహనాల తనిఖీ.. నిందితుల అరెస్టు



### రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం విచారకరం
### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ కుమార్

**నాగర్ కర్నూలు జిల్లా అక్టోబర్ 27( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

ఐదు వాయిదాల కరువు భత్యం(డిఏ) పెండింగ్ లో ఉండగా ప్రస్తుతం ఒక్క వాయిదాని మాత్రమే విడుదల చేయడం విచారకరమని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జోగు ప్రదీప్ కుమార్ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా తిమ్మాజీపేట మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చిన పదిహేను రోజుల్లో బకాయి పడిన మూడు వాయిదాల డిఏ విడుదల చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని గత పది నెలలుగా ఓపిక పట్టారనీ విమర్శించారు. తదుపరి మరో రెండు వాయిదాలు బకాయి పడడంతో ఉద్యోగుల్లో ఆందోళన మొదలైందన్నారు.నియమ సూచిక ధరల సూచీకి అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం ప్రకటించబడుతుందన్నారు. గత కొన్నేళ్ళుగా రాష్ట్రంలో ఈ ఆనవాయితీని పాటించటం లేదన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన సమయంలో ఇవ్వకుండా పండుగలప్పుడు కానుకలుగా ఇస్తున్నట్లు ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు ఉద్యోగుల జెఎసితో సిఎం జరిపిన చర్చల అనంతరం కనీసం రెండు వాయిదాల డిఏ అయినా ఇప్పుడు ఇస్తారని ఉద్యోగులు భావించారు. మంత్రివర్గం నిర్ణయం కోసం ఆశగా ఎదురు చూశారు. కానీ ఒక్క వాయిదా డిఏ మాత్రమే విడుదల చేయటంతో ఉద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రభుత్వం పెట్టే ఖర్చులన్నీ పెడుతూనే ఉద్యోగులకు న్యాయంగా ఇవ్వాల్సిన డిఏలకే ఆర్థిక పరిస్థితి ఆటంకమౌతుందా అని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హుస్సేనీ, వెంకటేష్,ఇబ్రహీం,శేఖర్ తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

**రాయపోల్ అక్టోబర్ 27 ప్రజా జ్యోతి**

బిజెపి రాయపోల్ మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ మేనకోడలు వివాహ్ వేడుకలకు హాజరై నూతన వధూవరులు హిందూ- నవీన్ గౌడ్ లను మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్, రాయపోల్ మాజీ అధ్యక్షులు మాదాసు వెంకట్ గౌడ్, మంకిడి స్వామి, గజ్వేల్ రామచంద్రం, నాయకులు నీల స్వామి, రవీందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరేష్ గౌడ్, నమసాని స్వామి, ఉదయపూర్ నర్సింలు, రామ్ సాగర్ వెంకట్ గౌడ్, మల్లేశం, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు జన్మదిన వేడుకలు





**సిద్దిపేట ప్రజాజ్యోతి:** సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ మహారాష్ట్ర ఇంచార్జ్ , కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, పార్టీ శ్రేణులు రక్తదానం చేశారు. కె.వి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు , అభిమానులు, పార్టీ శ్రేణులు భారీ కేకును కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు



## అచ్చంపేటలో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

### అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కింద 18 మండలాలు, 319 గ్రామాలు.
### అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ.

**అచ్చంపేట అక్టోబర్ 27( ప్రజా జ్యోతి ):**

అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లో భాగంగా నాగర్ కర్నూలు జిల్లాను అర్బన్ డెవలప్మెంట్ అథారిటీగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆదివారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నల్లమల ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డికి డెవలప్మెంట్ అథారిటీ ప్రకటించినందుకుగాను అచ్చంపేట నియోజకవర్గంతో పాటు నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్నటువంటి అన్ని మండలాల ప్రజల తరఫున నా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. నాగర్ కర్నూల్ డెవలప్మెంట్ అథారిటీ కింద 18 మండలాలు, 319 గ్రామాలు వీటన్నిటిని కలిపి వేగంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ఒక డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అచ్చంపేట నియోజకవర్గం లో ఆరు మండలాలలో సంబంధించి అచ్చంపేటలో 14 గ్రామ పంచాయతీలు, ఉప్పునుంతలలో 23, బల్మూరులో 17, లింగాలలో 18, వంగూరు 19, చారగొండ 07, అమ్రాబాద్ 01, వీటి అన్నిటినీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినందుకుగాను ప్రజలందరూ వర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అమ్రాబాద్, పదర మండలాలను కూడా ఏదో ఒక రకంగా ఈ మండలాలకు కూడా అవకాశం కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చేర్చేందుకు వినతి పత్రంలో విన్నవించుకుని కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రఘురాం, మాజీ ఎంపీపీ రామనాథం, పాలసిత లీకరణ కేంద్రం అధ్యక్షులు నరసయ్య యాదవ్, కో ఆప్షన్ మెంబర్ ఖాధర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ఉమామహేశ్వర దేవాలయ అభివృద్ధికి కృషి. ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):** శ్రీశైలం ఉత్తర ద్వారం అయిన అత్యంత ప్రాచీనమైన శ్రీ ఉమామహేశ్వర క్షేత్రం సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం ఉమామహేశ్వర దేవాలయ సందర్శనకు వచ్చిన ఎమ్మెల్యే వంశీకృష్ణను ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను, భక్తులను కల్పిస్తున్నటువంటి ఏర్పాట్లను సంబంధిత అధికారులను భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు అందిస్తున్నటువంటి అన్న ప్రసాదాల కేంద్రాన్ని సందర్శించి అన్నదానం చేసే ప్రదేశాన్ని శుభ్రత, ఆహార నాణ్యత, లడ్డూల తయారీ విధానం వాటిలో వాడుతున్న ప్రతి పదార్థాన్ని నాణ్యత మైన పదార్థాలను ఉపయోగించి వంటకాలు చేయాలని అధికారులను సిబ్బందికి సూచించారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో ఉమామహేశ్వర దేవాలయం ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. త్వరలోనే ఉమామహేశ్వర దేవాలయ సందర్శనకు అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రానున్నారని తెలిపారు. శ్రీ ఉమామహేశ్వర దేవాలయ అభివృద్ధికి పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు రచించి ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా పనిచేస్తున్నామని అన్నారు. 50 లక్షల తో నూతన కళ్యాణమండపం, 50 లక్షలతో పంచలింగాల అభివృద్ధి, రంగాపూర్ నుండి ఉమామహేశ్వర వరకు 15 కోట్లతో డబుల్ రోడ్డు ప్రతిపాదనలు పంపించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దైవ దర్శనం కోసం ఆన్లైన్ బుకింగ్ కల్పిస్తున్నామని, ఆన్లైన్ సేవల ద్వారా ఈ హుండీ ద్వారా ధాతలు విరాళాలు పంపవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, ఆలయ అధికారులు, నాయకుల గోపాల్ రెడ్డి, రామనాథం,లచ్చు నాయక్, లోకియా నాయక్, డైరెక్టర్లు పవన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం మండల మహాసభ

**(ప్రజా జ్యోతి )వంగూర్ అక్టోబర్ 27**

వంగూరులో ఘనంగా సిపిఎం మండల మహాసభ వంగూరు మండల కేంద్రంలో ఈరోజు సిపిఎం పార్టీ ఆరవ మహాసభ సమావేశం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో సిపిఎం నాయకులు ర్యాలీ నిర్వహించారు అనంతరం సిపిఎం జెండాను ఆవిష్కరించారు ఈ సమావేశంలో రాబోయే రోజుల్లో మండలంలో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి పర్వతాలు జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు మండల నాయకులు పాల్గొనడం జరిగింది



# కస్తూరిబా విద్యార్థులను పరామర్శించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ





**-విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా...**
**-విద్యార్థులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ఆదేశం**
**-అవసరమైతే విద్యార్థులకు ప్రైవేట్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించాలని ఆదేశం**

**సంగారెడ్డి, అక్టోబర్ 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** అస్వస్థతకు గురై సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న న్యాల్కల్ కస్తూరిబా గురుకుల విద్యార్థులను రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి దామోదర్ రాజానర్సిహా ఆదివారం పరామర్శించారు.న్యాల్కల్ మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అస్వస్థత గురి కావడంతో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు విషయం తెలిసిన వైద్య ఆరోగ్య మంత్రి దామోదర్ రాజానర్సిహా ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి మంత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి వైద్యులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆయన విద్యార్థులకు ధైర్యాన్ని నూరిపోస్తూ, వారు త్వరగా కోలుకుంటారని ధైర్యం చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి, వారు అధైర్యపడవద్దని, పిల్లలకు ధైర్యం చెప్పాలని అవసరమైతే ప్రైవేట్ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సౌకర్యం కల్పించనున్నట్లు వారికి ధైర్యం చెప్పారు ప్రభుత్వం విద్యార్థులకు అండగా ఉన్నదని భరోసా కల్పించారు .ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, విద్యార్థుల పరిస్థితిని మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు , సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులు ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి లో వైద్యులతో కలెక్టర్ సమీక్ష.

**పరిస్థితి విషమంగా ఉన్న విద్యార్థులను ప్రైవేటు ఆసుపత్రులకు తరలించడానికి ఏర్పాట్లు**

**సంగారెడ్డి, అక్టోబర్ 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదివారం సాయంత్రం సంగారెడ్డి జిల్లా ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని కస్తూరిబా పాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురై సంగారెడ్డి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండడంతో విషయం తెలిసిన మంత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించి విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను పరామర్శించారు విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించడంతో కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థుల పరిస్థితిపై వైద్యులతో సమీక్షించారు. విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. పరిస్థితి విషమంగా ఉన్న విద్యార్థులను వెంటనే మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించేలా ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత నిధులతో మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు

**- మాట నిలబెట్టుకున్నాం ప్రజాసేవకే మా జీవితం అంకితం**
**- చేవెళ్ల మాజీ ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి**

**చేవెళ్ల అక్టోబర్ 27(ప్రజా జ్యోతి):** ప్రజల ఇచ్చిన మాట నిలబెట్టు కున్నామ ని చేవెళ్ల మాజీ ఎంపీపీ విజ యలక్ష్మి రమ ణారెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండలం రామ న్నగూడ గ్రామం లో మాజీ ఎంపీపీ విజయలక్ష్మి రమ ణారెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట



కొరకు సొంత నిధులతో మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం పాల్గొన్నారు. అనంతరం పూజ కార్యక్రమం నిర్వహించి మినీ ఫంక్షన్ హాల్ లో ప్రారంభించారు. సందర్భంగా రత్నం మాట్లాడుతూ... గ్రామస్తుల సౌకర్యార్థం మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన మాజీ ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి ని అభినందించారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. మాజీ ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి మాట్లాడుతూ...చేవెళ్ల మండల పరిధిలోని రామన్నగూడ గ్రామంలో ఎంపీటీసీ పరిధిలోని ఐదు గ్రామాలు రామన్నగూడ, దామరగిద్ద, సింగప్పగూడ, న్యాలట, ఇబ్రహీంపల్లి గాను అదేవిధంగా చేవెళ్ల మండలంలోని అన్ని గ్రామాలకు అందుబాటులో ఉండే విధంగా మల్గారి లక్ష్మీ భాగ్యమ్మ, మల్లారెడ్డిల జ్ఞాపకార్థం మినీ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించమని అన్నారు. గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రజల కోసం మినీ ఫంక్షన్ హాల్ అందుబాటులోకి తెస్తానని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానన్నారు. ప్రజా సేవ కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. గ్రామస్తులు మినీ ఫంక్షన్ హాల్ లో వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్గారి కుటుంబ సభ్యులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## వైభవంగా సీతారామాంజనేయుల విగ్రహాల ప్రతిష్ట

**యాచారం, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):** స్థానిక యాచారం మండల కేంద్రంలోని రామాలయంలో ఆదివారం శ్రీ సీతారామాంజనేయుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు కొప్పు భాష, శ్రీరామ మందిర నిర్మాణ కార్యకర్త విశ్రాంత ప్రధానోపాధ్యాయులు విష్ణుమూర్తి ఇతరుల ఆధ్వర్యంలో మొదట మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి విగ్రహాలను అత్యంత వైభవంగా ఊరేగించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛరణాల నడుమ విగ్రహాలను ప్రతిష్టించారు. అనంతరం వారు మాట్లాడుతూ అందరి సహకారంతో విగ్రహాలను ప్రతిష్టించుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాండు చారి, సంతోష్ గుప్తా, నవీన్ గుప్తా ఇతరులతోపాటు ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఇంటి నుండి వెళ్లిపోయిన భార్య పిల్లలు



**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్27 (ప్రజాజ్యోతి)** కుటుంబ కలహాలతో ఓ గృహిణి తన పిల్లలను తీసుకొని వెళ్లిపోయిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర నాందేడ్ గురుద్వారా లంగర్ సాలీబ్ కు చెందిన మార్ దీప్ సింగ్ దయాసింగ్ (40) బ్రతుకుతెరువు కోసం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని జి స్కూల్ సమీపంలో ఉంటూ డ్రైవర్ గా చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.ఈ క్రమంలో అతని భార్య కిరణ్ కౌర్ (30) కు మధ్య కుటుంబ కలహాలు తలెత్తడంతో తన తన భార్య పిల్లలు అమన్ జిత్ (09), జాస్మిత్ (07),సిమ్రాన్ (07) లను 10 రోజుల క్రితం తీసుకొని ఇంటి నుండి చెప్పకుండా వెళ్లిపోవడం జరిగింది.ఈ విషయంపై పరిసర ప్రాంతాల్లో బంధువుల వద్ద స్నేహితుల వద్ద ఆరా తీసిన ఫలితం లేకపోవడంతో ఆదివారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.

## డ్రేపర్ స్టార్టప్ హౌస్‌లో చేరిన కౌషిక్, ఝాన్సీ

**ముషీరాబాద్, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి) :** ఆరోగ్యం-కేంద్రీకృత స్టార్టప్ పోషకమైన భోజన ఎంపికలను అందించాలనే లక్ష్యంతో న్యూట్రినోంనోం సంస్థను ఏర్పాటు చేసి, పరిశోధనా శాస్త్రవేత్తగా యునైటెడ్ స్టేట్స్ లో పనిచేసిన కౌషిక్, ఝాన్సీలు తమ వ్యవస్థాపక ప్రయాణాన్ని ప్రారంభించిన ప్రదేశమైన డ్రేపర్ స్టార్టప్ హౌస్ హైదరాబాద్‌లో ప్రత్యేకమైన వేడుకలో తమ వివాహాన్ని జరుపుకున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ దాదాపు 100 మంది సన్నిహిత కుటుంబ సభ్యులు, స్నేహితులు, డ్రేపర్ స్టార్టప్ హౌస్ కమ్యూనిటీ సభ్యుల మధ్య నిర్వహించినట్లు తెలిపారు. డ్రేపర్ స్టార్టప్ హౌస్‌ను వారి వేదికగా ఎంచుకోవడం ద్వారా తమకు అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉన్న ప్రదేశంలో వృత్తిపరంగా, వ్యక్తిగతంగా వారు నిర్మించుకున్న లోతైన అనుబంధాన్ని ప్రతిబింబిస్తూ పూర్తి-వృత్తాకార క్షణాన్ని జరుపుకున్నట్లు తెలిపారు.